క్లుప్తంగా

బీఆర్ఎస్ పాలనలోనే అన్ని వర్గాల సంక్షేమం



ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరిన చంద్రశేఖర్ తదితరులు

నాగోలు: బీఆర్ఎస్ పాలనలోనే అన్ని వర్గాల సంక్షేమం జరిగిందని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. కొత్తపేట్ డివిజన్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు, శృంగేరి కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.చంద్రశేఖర్ (కన్నయ్య) ముదిరాజ్ ఇతర నాయకులు 100 మంది గురువారం ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి నచ్చి పార్టీలోకి చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లేశం, వెంకటేష్, నర్సింహ, అరుణ్, అర్జున్, శివ, కార్తీక్, చరణ్, అనుదీప్, పవన్, వెంకన్న, వెంకటేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

చట్ట సభల్లో బీసీలకు సముచిత స్థానం కల్పించాలి



మాట్లాడుతున్న రఘురామ్ నేత

ఎల్‌బీనగర్: తెలంగాణలో బీసీలు ఎక్కువ సంఖ్యలో ఉన్న నియోజకవర్గాల్లో స్థానిక బీసీలకే ఎమ్మెల్యే టికెట్లు కేటాయించాలని తెలంగాణ బీసీ కులాల సమన్వయ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మ రఘురామ్ నేత డిమాండ్ చేశారు. గురువారం బీఎన్‌రెడ్డి డివిజన్ ఎస్‌కేడీ నగర్ కాలనీ సంక్షేమ సంఘ భవనంలో ఏర్పాటు చేసిన సమన్వయ వేదిక సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా రఘురామ్ మాట్లాడుతూ.. తెలంగాణలోని కొన్ని నియోజకవర్గాలలో 70శాతం ఓటర్లు బీసీ కులస్తులే ఉన్నప్పటికీ పలు పార్టీల నేతలు అగ్ర కులస్తులకే ఎమ్మెల్యే టికెట్లు కేటాయించటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో వేదిక సభ్యులు రాజు, రామరాజు, రమేష్, జగన్నాధం, ఆనంద్ పాల్గొన్నారు.

15 నుంచి ప్రత్యంగిరా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు



కరప్రతాలను విడుదల చేస్తున్న ఆలయ సెక్రటరీ మునిపల్లె శ్రీనివాస్ తదితరులు

దిల్‌సుఖ్‌నగర్: ఆర్‌కేపురంలోని కుర్తాళం పీఠం వారాహి సమేత ప్రత్యంగిరా పరమేశ్వరి దేవీ శరన్నవరాత్రులు ఈనెల 15 నుంచి 23 వరకు జరుగుతాయని ఆలయ సెక్రటరీ మునిపల్లె శ్రీనివాస్ తెలిపారు. గురువారం ఆర్‌కేపురంలో ప్రత్యంగిరా పరమేశ్వరి ఆలయంలో దసరా నవరాత్రుల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిరోజూ ఉదయం అమ్మవారికి విశేష 18 రకాల ద్రవ్యాలతో అభిషేకం, మహిళలచే కుంకుమార్చన, సాయంత్రం విశేష అలంకారం, భక్తి సంగీతం, మహా నక్షత్ర హారతులు, ప్రసాద వితరణ జరుగుతాయని తెలిపారు. దేవీ శరన్నవరాత్రులలో అమ్మవారి ప్రత్యేక అలంకరణ దర్శనములు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విట్టల్ శర్మ, సాయికుమార్ శర్మ, మునిపల్లె సువర్ణలత, అరుణ, హేమ, శ్రీపతి శర్మ, ఉదయ్ కుమార్, లావణ్య పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభం ఎక్కి వ్యక్తి హల్‌చల్



సైదాబాద్: మద్యం మత్తులో ఒక వ్యక్తి విద్యుత్ స్తంభం ఎక్కి హల్‌చల్ చేశాడు. సైదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఘటన గురించి వివరాలు ఈ విధంగా ఉన్నాయి.. సింగరేణి కాలనీలో నివసించే మోహన్ బాబు భార్య అతడితో గొడవపడి పుట్టింటికి వెళ్లింది. గురువారం మధ్యాహ్నం మద్యం సేవించిన అతను మత్తులో శంకేశ్వరబజార్‌లో ఒక హైటెన్షన్ విద్యుత్ స్తంభం ఎక్కాడు. గమనించి స్థానికులు ఇచ్చిన సమాచారంతో సైదాబాద్ పోలీసులు ఆ ప్రాంతంలో విద్యుత్ సరఫరా నిలిపివేయించారు. అతని భార్యా పిల్లలను అక్కడికి రప్పించి పోలీసులు సముదాయించటంతో అతను స్తంభం దిగాడు. అయితే మోహన్‌బాబు ఇలా చేయటం ఇదే మొదటిసారి కాదు. గత రెండేళ్ల కాలంలో అతను భార్యతో గొడవ పడి విద్యుత్ స్తంభాలు ఎక్కడం ఇది నాలుగో సారి. సైదాబాద్ పోలీసులు అతనికి కౌన్సెలింగ్ చేసి పంపించారు.

అధికారుల నిర్లక్ష్యం.. శిథిలావస్థలో గ్రంథాలయం



వనస్థలిపురం ఎన్జీఓస్ కాలనీలోని శాఖా గ్రంథాలయం

- శిథిలావస్థకు చేరిన వనస్థలిపురం గ్రంథాలయం
- పట్టించుకోని అధికారులు



పగుళ్ల మయంగా మారిన గ్రంథాలయం రేకుల కప్పు

వనస్థలిపురం: గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు. విద్యార్థులు మొదలు సీనియర్ సిటిజన్స్ వరకు జ్ఞాన సముపార్జనకు గ్రంథాలయాలకు వస్తుంటారు. అలాంటి గ్రంథాలయాలకు పాఠకుల ఆదరణ మెండుగా ఉన్నా నిర్వహణ లోపం, శిథిల భవనాలు, సరైన సౌకర్యాలు లేక పలు గ్రంథాలయాలు మూత పడుతుండగా, మరికొన్ని చోట్ల ఏదో నామమాత్రంగా నడుస్తున్నాయి. ప్రతి సంవత్సరం నవంబరు 14 నుంచి 20వ తేదీ వరకు దేశవ్యాప్తంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్నా తదనంతరం గ్రంథాలయాలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయి.

అధ్వానస్థితిలో వనస్థలిపురం శాఖా గ్రంథాలయం..

వనస్థలిపురం ఎన్జీవోస్‌కాలనీలో ఉన్న శాఖా గ్రంథాలయంకు ప్రజల ఆదరణ మెండుగా ఉన్నా సరైన వసతులు లేకపోవడంతో పాఠకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ గ్రంథాలయంకు వనస్థలిపురం, పరిసర 60 కాలనీల ప్రజలు వస్తుంటారు. 1991లో ఎన్జీవోస్‌కాలనీ సంక్షేమ సంఘం సమకూర్చిన రేకుల షెడ్డులోనే ప్రస్తుతం గ్రంథాలయం నడుస్తోంది. అయితే రేకుల షెడ్డు శిథిలావస్థకు చేరుకోవడంతో వర్షాకాలం కురుస్తు విలువైన గ్రంథాలు పాడయిపోతున్నాయి. గ్రంథాలయంకు తాగునీరు, టాయిలెట్ల సౌకర్యం, సరైన సిబ్బంది లేరు. గ్రంథాలయం భవనం కోసం హైదరాబాద్ సిటీ ఎంప్లాయీస్ కోఆపరేటీవ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ ఎన్జీవోస్ కాలనీలో 400 గజాల స్థలం కేటాయించి ఏళ్లు గడుస్తున్నా వివిధ కారణాలతో భవనం నిర్మాణానికి నోచుకోలేదు.

స్థలం ఉన్నా గ్రంథాలయ భవన నిర్మాణం జరగడం లేదు..

ప్రస్తుతం గ్రంథాలయం ఉన్న రేకులషెడ్డు శిథిలావస్థకు చేరుకోవడంతో కొన్ని ఏళ్ల క్రితమే గ్రంథాలయం కోసం హైదరాబాద్ సిటీ ఎంప్లాయీస్ కోఆపరేటీవ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ ఎన్జీవోస్‌కాలనీలో 400 గజాల స్థలం కేటాయించింది. స్థలం ఇచ్చినా గ్రంథాలయ పాలకవర్గం భవన నిర్మాణానికి పూనుకోవడం లేదు.

– సోమయాజులు, కార్యదర్శి, ఎన్జీవోస్ కాలనీ సంక్షేమ సంఘం

త్వరలోనే భవన నిర్మాణం పనులు చేపడతాం..

గ్రంథాలయం భవన నిర్మాణం కోసం హైదరాబాద్ సిటీ ఎంప్లాయీస్ కోఆపరేటీవ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ వారు ఎన్జీవోస్‌కాలనీలో స్థలం కేటాయించిన సంగతి నిజమే. భవన నిర్మాణం కోసం రూ.2 కోట్ల నిధులను జిల్లా గ్రంథాలయ సంస్థ కేటాయించింది. భవన నిర్మాణానికి కావాల్సిన అనుమతులు వచ్చాయి. స్థానిక ఎమ్మెల్యే, మంత్రి సహకారంతో త్వరలోనే భవన నిర్మాణం పనులు చేపడతాం.

– సత్తు వెంకటరమణారెడ్డి, చైర్మన్, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ

మలక్‌పేట నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కృషి



సైదాబాద్‌లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే బలాల, కార్పొరేటర్ అరుణరవీందర్‌రెడ్డి

సైదాబాద్: మలక్‌పేట నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే అహ్మద్ బలాల తెలిపారు. గురువారం ఆయన సైదాబాద్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణరవీందర్ రెడ్డి, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో కలిసి సైదాబాద్ డివిజన్‌లో పర్యటించారు. డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. సైదాబాద్‌లోని ఫిష్ మార్కెట్ వద్ద నూతనంగా నిర్మించనున్న సీసీ రహదారి పనులు, ఏపీహెచ్‌బీ కాలనీలోని చార్మినార్ ఫంక్షన్ హాల్ పక్కనున్న వాటర్ ట్యాంక్‌కు ఫెన్సింగ్ పనులు, సైదాబాద్ వార్డ్ ఆఫీస్ వద్ద ఉన్న పార్కులో వాకింగ్ ట్రాక్ నిర్మాణ పనులు, సైదాబాద్ కాలనీలోని గాంధీ పార్కులో ఓపెన్ జిమ్ పనులకు శంకుస్థాపన, కల్యాణ్‌నగర్‌లో ఆర్చ్ నిర్మాణం, వాకింగ్ ట్రాక్ షెడ్, సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మలక్‌పేట నియోజకవర్గంలోని ఆరు డివిజన్‌లలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యమిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ, వాటర్‌వర్క్స్ అధికారులు, ఆయా కాలనీల సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

ఇళ్లు లేని పేదలకు ప్రభుత్వ స్థలాలు కేటాయించాలి



సమావేశంలో ఇస్కఫ్ రాష్ట్ర అధ్యక్షుడు గోపాల్, ఇతర నాయకులు

దిల్‌సుఖ్‌నగర్: మహేశ్వరం నియోజకవర్గంలోని ఇళ్లు లేని పేదలందరికీ సీఎం కేసీఆర్ ప్రభుత్వ స్థలాలు కేటాయించాలని భారత సాంస్కృతిక సహకార స్నేహ సంఘం (ఇస్కఫ్) రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.గోపాల్ విజ్ఞప్తి చేశారు. గురువారం ఆర్‌కేపురం డివిజన్ ఎన్టీఆర్‌నగర్‌లోని తెలంగాణ ఫంక్షన్ హాల్‌లో ఇస్కఫ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. సీపీఐ భగత్ సింగ్‌నగర్ ఫేజ్–2 కార్యదర్శి పాపయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ.. సొంతింటి కల అనేది ప్రతి ఒక్కరికీ ఉంటుందన్నారు. ఆ కలను నెరవేర్చుకోవాలంటే మనమంతా కలిసికట్టుగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని చెప్పారు. ఇప్పటికే ఈ విషయమై మంత్రి సబితాఇంద్రారెడ్డికి వినతిపత్రం అందజేశానని తెలిపారు. దీనిపై తమ సహకారం ఉంటుందని మంత్రి హామీనిచ్చారని వెల్లడించారు. సీపీఐ భగత్‌సింగ్‌నగర్ శాఖ ఫేజ్–1 కార్యదర్శి మహమూద్ మహబూబ్ మాట్లాడుతూ.. ప్రస్తుతం డబుల్ బెడ్ రూంలు నిర్మించే సమయం లేదని ప్రభుత్వం గ్రహించి.. వెంటనే ఇళ్లు లేని పేద కుటుంబాలకు స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. సీపీఐ ఎన్టీఆర్ నగర్ కార్యదర్శి మహ్మద్ ఇస్మాయిల్, ఎన్టీఆర్‌నగర్ ముఖ్య నాయకులు మున్నాబాయ్, షకీల్, యాదయ్య, సయ్యద్ ఇస్మాయిల్, ఎండీ ఇస్మాయిల్, ఇన్సాఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మునీర్ పటేల్, సీపీఐ సీనియర్ నాయకుడు జాహెద్, సీపీఐ నగర కార్యవర్గసభ్యుడు ఎస్ఎ మన్నన్ పాల్గొన్నారు.

ఆటోనగర్ లోపల ఇసుక లారీ అడ్డాను ఏర్పాటు చేయొద్దు



నిరసన దీక్ష చేస్తున్న అసోసియేషన్ నేతలు

మన్సూరాబాద్: ఆటోనగర్ పారిశ్రామికవాడలోని ఐలా స్థలంలో ఇసుక లారీల అడ్డాను ఏర్పాటు చేయొద్దని ది హైదరాబాద్ ఆటోనగర్ మెకానికల్ అండ్ టెక్నీషియన్స్ అసోసియేషన్ నేతలు ఆంజనేయులుగౌడ్, సప్తగిరి శర్మ కోరారు. ఆటోనగర్ లోపల ఇసుక లారీల అడ్డాను ఏర్పాటు చేయటాన్ని నిరసిస్తూ ఆటోనగర్‌లోని ది హైదరాబాద్ ఆటోనగర్ మెకానికల్ అండ్ టెక్నీషియన్స్ అసోసియేషన్ కార్యాలయం వద్ద గురువారం నిరసన దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆటోనగర్ పారిశ్రామిక వాడలో ఇసుక లారీల అడ్డను ఏర్పాటు చేస్తే ట్రాఫిక్ సమస్యలతో పాటు ప్రమాదాలు జరిగే అవకాశముందన్నారు. ఇప్పటికే ఆటోనగర్‌లోని రహదారులు ట్రాఫిక్ సమస్యలతో నిండిపోతున్నాయని, ఇసుక లారీలు కూడా ఇక్కడికి వస్తే ఇబ్బందులు తప్పవని తెలిపారు. ఈ విషయమై ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, టీఎస్ఐఐసీ అధికారులకు పలుమార్లు విజ్ఞప్తి చేశామని పేర్కొన్నారు. అంతేకాకుండా టీఎస్ఐఐసీ స్థలంలో ది హైదరాబాద్ ఆటోనగర్ మెకానికల్ అండ్ టెక్రీషియన్స్ అసోసియేషన్ భవనానికి స్థలాన్ని కేటాయిస్తామని గతంలో హామీ ఇచ్చారని, ఇప్పుడ ఇసుకలారీల అడ్డాగా మార్చటాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. అధికారులు, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తమ నిర్ణయాన్ని మార్చుకునే వరకు ఆందోళన చేస్తామని, ఎట్టి పరిస్థితుల్లోని టీఎస్ఐఐసీ స్థలంలోకి ఇసుక లారీల అడ్డాను రానివ్వమన్నారు. ఈ కార్యక్రమంలో రవికుమార్, చల్మారెడ్డి, కిరణ్‌చారి, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నేడు మలక్‌పేటలో అల్పాహార పథకం ప్రారంభం

చాదర్‌ఘాట్: ప్రభుత్వం ప్రవేశ పెట్టిన విద్యార్థులకు అల్పాహార పథకాన్ని శుక్రవారం మలక్‌పేటలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రారంభిస్తున్నట్లు సర్కిల్–6 డిప్యూటీ కమిషనర్ జయంత్ తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రేటర్ మున్సిపల్ అడిషనల్ కమిషనర్ స్నేహ షబరీస్, ఎమ్మెల్యే బలాల, కార్పొరేటర్ మినాజుద్దీన్ హాజరై పథకాన్ని ప్రారంభిస్తారని ఆయన తెలిపారు.

ఆయుష్మాన్ భారత్‌తో పేదలకు లబ్ధి



ఆయుష్మాన్ భారత్ కార్డులను అందజేస్తున్న కార్పొరేటర్ ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి

చైతన్యపురి: కేంద ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా పేదలు ఎంతో లబ్ధి చేకూరుతుందని, ఏ ప్రైవేటు ఆస్పత్రిలోనైనా రూ.5 లక్షల ఉచిత చికిత్స అందించటం జరుగుతుందని గడ్డిఅన్నారం కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం డివిజన్‌లోని పలు కాలనీల్లో ఆయుష్మాన్ భారత్ నమోదు కేంద్రాన్ని పరిశీలించారు. అర్హులైన వారికి ఆయుష్మాన్ భారత్ కార్డులు అందజేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం 2018లో ఆయుష్మాన్ భారత్ పథకాన్ని అందుబాటులోకి తెచ్చిందని, అమలు చేయటంలో తెలంగాణ ప్రభుత్వం కాలయాపన చేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు నిరంజన్, శ్రీనివాస్, శరత్, బీజేపీ నాయకులు లక్ష్మిదేవి, షేక్ ఉమర్, సురేందర్ రెడ్డి, మురళి, శివరాం, ఆమంచి శ్రీను, సాయి, తేజేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

రేపు ఉచిత వైద్య శిబిరం

సైదాబాద్: ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రముఖ రుమటాలజీ వైద్య నిపుణులు డాక్టర్ దత్తకుమార్, డాక్టర్ అశోక్ సూచించారు. గురువారం మలక్‌పేటలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఈనెల 7న మలక్‌పేటలోని దత్తకుమార్ క్లినిక్‌లోని శ్రీనివాస మెడికల్ షాపు ప్రాంగణంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిబిరంలో ఉచిత యూరిక్ యాసిడ్ పరీక్షలు, ఉచిత నరాల పటిష్టత పరీక్షలు చేస్తారని తెలిపారు. మద్యం, మాంసాహారం అలవాటు ఉన్నవారు తరచూ యూరిక్ యాసిడ్ పరీక్షలు చేయించుకోవాలని వారు సూచించారు. తద్వారా కిడ్నీలు, కీళ్లను కాపాడుకోవచ్చన్నారు. 99636 94026లో సంప్రదించాలి.

ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

చాదర్‌ఘాట్: నేడు రవీంద్రభారతిలో జరిగే ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవాన్ని విజయవంతం చేయాలని వయోవృద్ధుల సంక్షేమశాఖ డైరెక్టర్ బి.శైలజ తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ హాజరవుతున్నారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు.

బీఆర్ఎస్‌తోనే మరింత అభివృద్ధి సాధ్యం



ఆత్మీయ సమ్మేళనంలో అజిత్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ సునరితరెడ్డి తదితరులు

మలక్‌పేట: బీఆర్ఎస్‌తోనే తెలంగాణలో మరింతగా అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ మలక్‌పేట నియోజకవర్గ అభ్యర్థి తీగల అజిత్‌రెడ్డి అన్నారు. మూసారంబాగ్ డివిజన్ పరిధిలోని గాంధీనగర్‌లో అధ్యక్షుడు పోటేల్ నవీన్‌యాదవ్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి ఆయన హాజరై మాట్లాడుతూ.. దళితబంధు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, రైతుబంధు, రైతుభీమా లాంటి పథకాలు అమలుపరుస్తున్న సీఎం కేసీఆర్ పాలన ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో హైదరాబాద్ ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ప్రతిపక్షాల కల్లబొల్లి మాటలు నమ్మకుండా, కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ సమ్మేళనంలో డివిజన్ మాజీ కార్పొరేటర్ సునరితారెడ్డి, అధ్యక్షుడు చెల్లూరి రఘునందన్ రెడ్డి, నాయకులు శంకర్‌యాదవ్, శ్రీనివాస్‌యాదవ్, రాజేశ్వర్‌రెడ్డి, పున్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ధర్మేందర్, కృష్ణారెడ్డి, అశోక్‌రెడ్డి, సదానందనం, హెచ్‌ఆర్ ప్రవీణ్, నాగరాజు, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

మధుసూదన్‌రెడ్డిపై పోలీసులకు ఫిర్యాదు



సీఐ జలేంధర్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న రవికుమార్

హస్తినాపురం: ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిపై చంపాపేట కార్పొరేటర్ వంగా మధుసూదన్‌రెడ్డి నిరాధారమైన ఆరోపణలు చేస్తూ కించపరిచేలా కరపత్రాలు ముద్రించడం ఎంతవరకు సమంజసమని వనస్థలిపురం డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చింతల రవికుమార్ ప్రశ్నించారు. గురువారం వనస్థలిపురం సీఐ జలేంధర్‌రెడ్డికి కార్యకర్తలతో కలిసి వంగా మధుసూదన్‌రెడ్డిపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని రవికుమార్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిపై రౌడీషీట్ తెరవాలని కరపత్రాలు వేయడం, నిరాధారమైన ఆరోపణలు చేయడం మంచి పద్ధతికాదని భూములను కబ్జాచేసి ఎన్నో క్రిమినల్ కేసులు ఉన్న మధుసూదన్‌రెడ్డి దొంగే దొంగ అన్న చందంగా కరపత్రాలు వేయడం సిగ్గుచేటని అన్నారు. ఈ కార్యక్రమంలో మధుగౌడ్, లతాఆనంద్ రాజ్, పీవీ నర్సింహారావు, గడాల రాజునాయి, శ్రీనివాస్‌యాదవ్, రామ్‌రెడ్డి, నాని పాల్గొన్నారు.

వెంకటస్వామి ఆశయ సాధనకు కృషి చేస్తాం



నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

చాదర్‌ఘాట్: పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచిన మహనీయుడు స్వర్గీయ వెంకటస్వామి ఆశయ సాధనకు కృషి చేస్తామని ఓల్డ్ మలక్‌పేట డివిజన్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కొమిరెల్లి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం వెంకటస్వామి 94వ జయంతి పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. వెంకటస్వామి కార్మికులు, పేదలకు అండగా నిలిచారన్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆయన అడుగుజాడల్లో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బాబు శ్రీనివాస్, రాజేందర్, నరసింహ, ప్రశాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌గుప్తా, మణిపాల్‌కుమార్ పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి

ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, కార్పొరేటర్ నర్సింహారెడ్డి

మన్సూరాబాద్: నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. మన్సూరాబాద్ డివిజన్‌లో రూ.12.36 కోట్లతో చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డితో కలిసి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎల్‌బీనగర్ నియోజకవర్గం అభివృద్ధిలో ముందుంజలో ఉందని, ఎవరికైన అనుమానం ఉంటే సమాచార హక్కు చట్టంతో తెలుసుకోవచ్చన్నారు. వేల కోట్లతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టామని, రాబోయే రోజుల్లో ఇంకా చేయాల్సి ఉందని పేర్కొన్నారు. నగర శివారు ప్రాంతాల్లో నూతనంగా కాలనీలు ఏర్పడుతుండంతో మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత ఉందని, ఆ దిశగానే దశలవారీగా పనులు చేపడుతున్నామన్నారు. శివారు ప్రాంతాలపై దృష్టి సారించి ప్రత్యేక ప్రణాళికలతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన నల్లా నీరు అందిస్తున్నామని, నియోజకవర్గంలో 82 కిలోమీటర్ల మేర నల్లా పైప్‌లైన్ పనులు జరుగుతున్నాయన్నారు. కొలను శివారెడ్డినగర్‌కాలనీలో లో ఓట్లేజీ సమస్య తలెత్తకుండా చర్యలు చేపడుతున్నట్లు స్పష్టంచేశారు. ఎల్‌బీనగర్ నియోజకవర్గాన్ని రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దే ప్రయత్నంలో సాగుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి, నాయకులు పోచబోయిన ఈశ్వరమ్మయాదవ్, జగదీష్‌యాదవ్, కొసనం ధనలక్ష్మి వెంకట్ రెడ్డి, యువనేత జక్కిడి రఘువీర్‌రెడ్డి, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు నాంపల్లి రామేశ్వర్, హరీష్‌రెడ్డి, జగన్, శ్రీధర్‌గౌడ్, కాలనీలవాసులు సాంబిరెడ్డి, మహేందర్‌యాదవ్, కొలను నరేందర్‌రెడ్డి, జన్నెపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, ఐతగోని శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ బతుకమ్మ చీరలు



సరస్వతీనగర్‌లో బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ శ్వేతామధుకర్‌రెడ్డి

సైదాబాద్: ఐఎస్‌సదన్ డివిజన్ పరిధిలోని అర్హులైన మహిళలు అందరికీ బతుకమ్మ చీరలు అందజేస్తామని కార్పొరేటర్ శ్వేతామధుకర్‌రెడ్డి తెలిపారు. గురువారం సరస్వతీనగర్ కాలనీ, సాయినగర్, ఎస్ఎన్‌రెడ్డి కాలనీల్లో ఆమె చీరల పంపిణీని ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ.. ఐఎస్‌సదన్‌లోని కాలనీలు, బస్తీల వద్ద కేంద్రాలు ఏర్పాటు చేసి చీరలు అందజేస్తామన్నారు.

సైదాబాద్‌లో...

సైదాబాద్ డివిజన్ పరిధిలోని ఎల్‌సీహెచ్ కాలనీలోని మహిళా భవన్, పద్మావతీ కల్యాణ పండపంలో నిర్వహించిన కార్యక్రమాల్లో కార్పొరేటర్ అరుణ రవీందర్‌రెడ్డి బతుకమ్మ చీరల పంపిణీని ప్రారంభించారు.